ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :203 సోమవారం మే 18 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## అక్రమాల మాఫియాను తలపిస్తుంది ఆ కార్యాలయంలో చేతివాటం లేకుండా పని జరగదు

**దళారులతో పోతే గాని రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహం :సంగారెడ్డి జిల్లా గ్రామం జోగిపేటసబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. సాధారణ రిజిస్ట్రేషన్ నుండి చిన్నచిన్న ధ్రువపత్రాల వరకూ 'చేతివాటం' లేకుండా పని జరగదని బాధితులు వాపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి..అధికారులదళారుల కుమ్మక్కుతో దొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు, పేరుమార్పిడి, పత్రాల్లో సవరణలు లాంటి సేవలు భారీ లంచాల కోసమే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి..**




మన ప్రజా ప్రతినిది//జోగిపేటసబ్ రిజిస్ట్రార్ కార్యాలయం:దళారులతో పోతే గాని రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహం :సంగారెడ్డి జిల్లా గ్రామం జోగిపేటసబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. సాధారణ రిజిస్ట్రేషన్ నుండి చిన్నచిన్న ధ్రువపత్రాల వరకూ 'చేతివాటం' లేకుండా పని జరగదని బాధితులు వాపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. .అధికారులదళారుల కుమ్మక్కుతో దొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు, పేరుమార్పిడి, పత్రాల్లో సవరణలు లాంటి సేవలు భారీ లంచాల కోసమే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి..





**సాధారణ సేవలకు కూడా లంచం తప్పదా?**కార్యాలయానికి వచ్చే ప్రజల మాటల్లోమార్కెట్ విలువ ధ్రువపత్రం,ఎన్ కాంబమెన్స్ సర్టిఫికేట్ (ఇసి సిసి),పేరు మార్పు,పత్రాల్లో చిన్నతప్పిదాల సరిదిద్దింపులకి ఎంతో కొంత ముట్ట చెప్పాలి.. ఆ సబ్ రిజిస్ట్రార్ కు **అన్నింటా 'చేతి'వాటమే.. ,?**ఏ పని అయినా కొంత మొత్తాన్ని తప్పక ముట్టజెప్పాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. దస్త్రాన్ని బట్టి .10000 పది వేల రూపాయల నుండి .20000 ఇరవై వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని, కొంత క్లిష్టమైన రిజిస్ట్రేషన్లకు అయితే లక్షల్లో డబ్బులు అడుగుతున్న పరిస్థితి నెలకొన్నట్టు బాధితులు చెబుతున్నారు సంగారెడ్డి జిల్లా గ్రామం జోగిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దళారులకు అడ్డగా మారింది సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వారిదే హవా..,?కార్యాలయంలో దళారుల హవా అంతగా పెరిగిపోయి, వారి లేకుండా క్యూలైన్ కూడా కదలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దళారులే ఫైళ్లు తీసుకెళ్లి తెచ్చే పరిస్థితి ఉండడంతో, వారికి ఎవరూ అడ్డంకి చెప్పలేని పరిస్థితి నెలకొని ఉంది."ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే పై అధికారులు చూడరా? లేక వారికి కూడా వాటాలు ఉన్నాయా " అని అనుమానాలు వస్తున్నాయి . రోజుకో కొత్త ఆరోపణలు వినిపిస్తున్నా ఇప్పటివరకు విభాగం నుంచి ఎలాంటి కఠిన చర్యలు కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తుంది...ఆ సబ్ రిజిస్ట్రార్ పై తక్షణ విచారణ, చేసి అక్రమాలకు తెరదించాలి సంగారెడ్డి జిల్లా గ్రామం జోగిపేట ప్రజలు కోరినది ఒక్కటేసబ్రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న లంచాలు, దళారుల ఆధిపత్యంపై తక్షణ విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని. నిజమైన సేవ కోసం వచ్చే సాధారణ ప్రజలు ఇలాంటి దౌర్జన్యాలకు గురికావొద్దని వారు వేడుకుంటున్నారు.దళారులకు అడ్డాగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రజల సమస్యలపై సంబంధిత శాఖ ఎప్పుడు స్పందించనుంది? ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడ లేని విజీలెన్స్ అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇకనైనా స్పందించి సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయం పైన తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజానీకం అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :203 సోమవారం మే 18 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## బండి సంజయ్ తొలగింపునకు కేటీఆర్ డిమాండ్

-పోక్సో కేసుపై కేంద్రంపై బీఆర్ఎస్ విమర్శలు
-విచారణపై అనుమానాలు వ్యక్తం చేసిన కేటీఆర్
-బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్



హైదరాబాద్, మే 17 (మనప్రజాప్రతినిధి): కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్ నా భవిష్యత్తు' కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా మౌనం పాటించిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి న్యాయం జరగకుండా చూడాలని ప్రయత్నించాయని విమర్శించారు. అయితే బాధితురాలి తరపున బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాటం చేసిందని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణ విషయంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తరచూ చెప్పే 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా తొలిసారి ఒక కేంద్ర మంత్రికి చెందిన కుటుంబ సభ్యుడిపై లుకౌట్ సర్క్యులర్ జారీ చేసే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపుతాయని అభిప్రాయపడ్డారు. బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగితే ఈ కేసులో నిష్పక్షపాత విచారణ జరగకపోవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. నిందితుడిని దాదాపు తొమ్మిది రోజుల పాటు దాచిపెట్టింది కేంద్ర మంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను కూడా భయభ్రాంతులకు గురిచేసి కేసును బలహీనపర్చే ప్రయత్నాలు జరిగాయని విమర్శించారు. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కీలక పదవుల్లో కొనసాగడం రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా అవమానకరమని కేటీఆర్ మండిపడ్డారు. ఇదే సమయంలో ఈ కేసుపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళా కమిషన్ సభ్యులకు సీతక్క అభినందనలు



-నూతన బాధ్యతలు చేపట్టిన కమిషన్ బృందం
-మహిళా సంక్షేమంపై చర్చలు
-కమిషన్ సభ్యులతో సమావేశమైన మంత్రి

హైదరాబాద్, మే 17 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ గద్వాల విజయతో పాటు కమిషన్ సభ్యులు రాష్ట్ర మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమం, కమిషన్ బాధ్యతలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. ఇటీవల తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గద్వాల విజయతో పాటు సభ్యులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు పొందారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి మంత్రి సీతక్క అభినందనలు తెలిపారు. తెలంగాణ మహిళల హక్కుల పరిరక్షణ, భద్రత, సాధికారత కోసం మహిళా కమిషన్ కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించినట్లు తెలిసింది. మహిళల సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయాలని కోరినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సీతక్క ఈ సందర్భంగా పేర్కొన్నట్లు తెలిసింది. మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించినట్లు సమాచారం. తెలంగాణ మహిళా కమిషన్ కూడా మ హిళల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణలో కమిషన్ మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించినట్లు సమాచారం. ఈ సమావేశం మర్యాదపూర్వకంగా జరిగినప్పటికీ మహిళల సంక్షేమానికి సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. నూతన బాధ్యతలు చేపట్టిన కమిషన్ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



-కొల్లాపూర్ మార్కెట్ యార్డు సందర్శించిన మంత్రి
-తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జూపల్లి
-ప్రతి గింజ కొనుగోలుకు కట్టుబడి ఉన్నామన్న హామీ

నాగర్‌కర్నూల్, మే 17 (మనప్రజాప్రతినిధి): ఇటీవల కురిసిన అకాల వర్షాల ప్రభావంతో తడిసిన ధాన్యం, మొక్కజొన్న నిల్వలను పరిశీలించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. క్షేత్రస్థాయిలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసినప్పటికీ జిల్లా అధికారుల పర్యవేక్షణలో వాటిని గోదాములకు తరలిస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు వేగంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కొనుగోలు ప్రక్రియను ముఖ్యమంత్రి



## నీట్ లీకేజీపై మోదీని ప్రశ్నించిన రాహుల్

-విద్యాశాఖ మంత్రి రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్
-వరుస పేపర్ లీకేజీలపై కేంద్రంపై తీవ్ర విమర్శలు
-మోదీ మౌనంపై ప్రశ్నల వర్షం కురిపించిన ప్రతిపక్ష నేత



న్యూఢిల్లీ, మే 17 (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం మరోసారి రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ, నీట్ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పేపర్ లీకేజీ ఘటనల తర్వాత కూడా కేంద్రం సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపిస్తోందని, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి బాధ్యత ఉండాలని సూచించారు. గతంలో జరిగిన నీట్ పరీక్షల్లో కూడా పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర వివాదాలు తలెత్తాయని రాహుల్ గుర్తు చేశారు. నీట్ 2024లో పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు అయిందని, ఆ సమయంలో సీబీఐ విచారణ చేపట్టారని పేర్కొన్నారు. ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారని, కానీ మూల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు నీట్ 2026లో కూడా అదే పరిస్థితి పునరావృతం కావడం ఆందోళనకరమని అన్నారు. పేపర్ లీక్ జరిగినప్పటికీ సంబంధిత మంత్రిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రతి సారి విచారణలు, కమిటీలు ఏర్పాటు చేయడం తప్ప కేంద్రం అసలు సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యల్లో ప్రధాని మోదీని నేరుగా ప్రశ్నించారు. వరుసగా పేపర్ లీక్ ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి..? పరీక్షల వ్యవస్థలో లోపాలు ఎక్కడ ఉన్నాయో ప్రభుత్వం ఎందుకు గుర్తించలేకపోతోంది..? విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశంపై ప్రధాని ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. ఇక వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఎందుకు బాధ్యత వహింపజేయడం లేదని నిలదీశారు. పరీక్షా వ్యవస్థపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో నమ్మకం దెబ్బతింటోందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ఇలాంటి ఘటనలు వారి మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం ఇప్పటికే దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## పెళ్లి నిరాకరించిందని వివాహిత కుటుంబంపై యాసిడ్ దాడి



-నిద్రిస్తున్న కుటుంబంపై వ్యక్తి దారుణ చర్య
-మహిళ, భర్త, పిల్లలకు తీవ్ర గాయాలు
-నిందితుడి కోసం పోలీసుల గాలింపు

లక్నో, మే 17 (మనప్రజాప్రతినిధి): పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించిందనే కక్షతో ఓ వ్యక్తి వివాహిత మహిళ కుటుంబంపై యాసిడ్ దాడికి పాల్పడిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో తీవ్ర కలకలం రేపింది. నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చొరబడి మహిళతో పాటు ఆమె భర్త, పిల్లలపై దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లా షేర్‌గఢ్ ప్రాంతానికి చెందిన దేవి తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తోంది. అదే ప్రాంతానికి చెందిన ఉమేష్ కశ్యప్ ఇప్పటికే వివాహితుడే అయినప్పటికీ, దేవిని పెళ్లి చేసుకోవాలని కొంతకాలంగా ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. అయితే ఆమె అతని ప్రతిపాదనను స్పష్టంగా తిరస్కరించడంతో ఉమేష్ కక్ష పెంచుకున్నాడని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఉమేష్ దేవి ఇంటి పైకప్పు మార్గంగా లోపలికి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో ఇంటి వరండాలో కుటుంబంతో కలిసి నిద్రిస్తున్న దేవి, ఆమె భర్త, ఇద్దరు పిల్లలపై దోమతెర ద్వారా యాసిడ్ పోసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దాడి జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు తీవ్ర గాయాలతో అరుపులు చేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది


మెదటి పేజీ తరువాయి



రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని మంత్రి వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రంలో మొక్కజొన్న దిగుబడి భారీగా పెరగడంతో గోదాముల కొరత ఎదురవుతోందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కాటన్ గోదాములు, ప్రైవేట్ గోదాములతో పాటు అవసరమైన చోట ఫంక్షన్ హాళ్లను కూడా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా పనిచేస్తోందని చెప్పారు. లారీల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని అంశాలను సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో మొక్కజొన్న ధరలు తక్కువగా ఉన్నప్పటికీ రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వమే అధిక ధరకు కొనుగోలు చేస్తోందన్నారు. అంతకుముందు కొల్లాపూర్ మండలం ఎనబెట్ల గ్రామ శివారులో పిడుగుపాటుతో 30 గొర్లను కోల్పోయిన బాధిత కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇస్తూ తక్షణ సాయంగా రూ.50 వేల నగదు అందజేశారు.

# పెళ్లి నిరాకరించిందని వివాహిత కుటుంబంపై యాసిడ్ దాడి

మెదటి పేజీ తరువాయి



సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి ఆందోళ నకరంగా ఉండటంతో జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం బాధితులకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న ఉమేష్‌ను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని అధికారులు తెలిపారు. దాడికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. వ్యక్తిగత కోపాలు, తిరస్కరణలను హింస రూపంలో వ్యక్తపరచడం సమాజానికి ప్రమాదకర సంకేతంగా మారుతోందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనలు మహిళల భద్రతపై మళ్లీ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

# శ్రీకాకుళం పర్యటన విజయవంతం స్వర్ణాంధ్రకు సీఎం హామీలు

**-నరసన్నపేట సభకు భారీగా తరలివచ్చిన జనసందోహం**
**-ఉత్తరాంధ్ర అభివృద్ధిపై కీలక ప్రకటనలు**
**-పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని సీఎం స్పష్టం**



శ్రీకాకుళం, మే 17 (మనప్రజాప్రతినిధి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లా పర్యటన రాజకీయంగా, పరిపాలనా పరంగా ప్రాధాన్యం సంతరించుకుంది. నరసన్నపేట వేదికగా నిర్వహించిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరయ్యాయి. సభకు తరలివచ్చిన జనసందోహం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి ఉన్న బలాన్ని మరోసారి చాటిచెప్పిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై పలు కీలక ప్రకటనలు చేశారు. గత కొన్నేళ్లుగా వలసల జిల్లాగా మారిన ఉత్తరాంధ్ర పరిస్థితిని పూర్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో ఇక్కడి ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇతర ప్రాంతాల ప్రజలే ఉత్తరాంధ్రకు వచ్చేలా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, పోర్టులు, విమానాశ్రయాల ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. ఉపాధి అవకాశాలు పెంచి యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నేరడి బ్యారేజ్ ప్రాజెక్టుపై కూడా సీఎం కీలక ప్రకటన చేశారు. ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు సాధించామని, రాబోయే మూడేళ్లలో పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కూడా పలు హామీలు ప్రకటించారు. రాజులచెరువు ఆధునీకరణ, పట్టణంలో రూ.15 కోట్లతో రహదారుల నిర్మాణం, దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు పేరుతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు, శ్రీముఖలింగం ఆలయ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. అనంతరం పర్యటన ముగించుకుని అమరావతికి బయలుదేరిన ముఖ్యమంత్రికి కేంద్రమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, పోలీసు సిబ్బంది, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.

# అట్రాసిటీ కేసులో పాస్‌పోర్ట్ అప్పగించిన రజిని

**-హైకోర్టు షరతుల మేరకు పోలీసులకు సమర్పణ**
**-డీఎస్పీ కార్యాలయంలో పాస్‌పోర్ట్ అందజేసిన మాజీ మంత్రి**
**-వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైసీపీ నేత**



గుంటూరు, మే 17 (మనప్రజాప్రతినిధి): మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో హైకోర్టు విధించిన షరతుల మేరకు పాస్‌పోర్ట్‌ను పోలీసులకు అప్పగించారు. ఆదివారం నరసరావుపేట డీఎస్పీ కార్యాలయానికి వెళ్లిన ఆమె, అధికారులకు పాస్‌పోర్ట్‌ను అందజేసి కోర్టు ఆదేశాలను పాటించారు. చిలకలూరిపేటకు చెందిన టీడీపీ నేత పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా యడ్లపాడు పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు నుంచి ఉపశమనం పొందేందుకు ఆమె హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు, షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లు సమాచారం. అందులో భాగంగా విచారణ పూర్తయ్యే వరకు విదేశాలకు వెళ్లకూడదని, పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు విడదల రజిని తన న్యాయవాదులతో కలిసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలిశారు. అనంతరం పాస్‌పోర్ట్‌ను అధికారికంగా సమర్పించి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని కూడా నమోదు చేసినట్లు తెలిసింది. మాజీ మంత్రి కార్యాలయానికి రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ కార్యాలయం వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా వ్యవహరించారు. ఇదిలా ఉండగా 2024 ఎన్నికల అనంతరం విడదల రజిని వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి కోట్ల రూపాయలు వసూలు చేశారనే ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆమె కుటుంబ సభ్యులపై కూడా చర్యలు కొనసాగుతున్నాయి.

# రౌడీ షీటర్లకు డీసీపీ ప్రత్యేక కౌన్సిలింగ్



వరంగల్, మే 17 (మనప్రజాప్రతినిధి): వరంగల్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ ధార కవిత, రౌడీ షీటర్లతో నేరుగా మాట్లాడి వారి ప్రవర్తన, పరిస్థితులపై ఆరా తీశారు. గతంలో నమోదైన కేసులు, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తులో మారాల్సిన అంశాలపై వారికి అవగాహన కల్పించారు. జీవితంలో మార్పు తీసుకురావాలంటే చట్టవ్యతిరేక చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని డీసీపీ తెలిపారు. చిన్నచిన్న వ్యక్తిగత విభేదాలు, తగాదాలు పెద్ద గొడవలకు దారితీసే అవకాశం ఉందని, వాటిని పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. ఇకపై ఎవరైనా గొడవలు, భూ వివాదాలు, దాడులు లేదా ఇతర నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి ఉంచినట్లు వెల్లడించారు. నగరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని డీసీపీ పేర్కొన్నారు. ప్రజల సహకారం కూడా పోలీసులకు అవసరమని, అనుమానాస్పద ఘటనలు లేదా వ్యక్తుల గురించి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాజంలో నేరాల తగ్గుదలకు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఇంచార్జ్ హనుమకొండ ఏసీపీ నరసింహరావు, మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్, ఎస్ఐలు పాల్గొన్నారు. రౌడీ షీటర్లకు చట్టపరమైన అంశాలు, నేరాల వల్ల కలిగే పరిణామాలు, వ్యక్తిగత జీవితంపై పడే ప్రభావం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )వైభవోపేతంగా విద్యా విజయోత్సవం...ప్రజా-పాలన ప్రగతి-ప్రణాళిక విద్యా వారోత్సవాలు 2026 ముగింపు రోజున విద్యా విజయోత్సవ వేడుకలను పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల వేదికగా ఘనంగా నిర్వహించారు నేరేడుచర్ల మండల పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలందు పదవ తరగతి చదివి ూాజ'26 ఫలితాలనందు మండల ప్రథమ మరియు ఆయా పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు దాతలు అందించిన నగదు బహుమతులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, ఎంఈఓ ఎం బాలు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ నేరేడుచర్ల పురపాలిక కో ఆప్షన్ నెంబర్ అలక శ్రవణ్ కుమార్ రెడ్డి ప్రధా నోపాధ్యాయులు బట్టు మధు, పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, తాటికొండ రవీందర్ రెడ్డి లతో కలిసి అందించి శాలువా,మొమెంటోలతో ఘనంగా సత్కరించారు 558/600 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించిన సోమారం హైస్కూల్ విద్యార్థిని కొండ లోహితకు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి రూ10000/లుమరియు నేరేడుచర్ల హైస్కూల్ విద్యార్థిని ఎం లిఖిత( 536/600)కు నేరేడుచర్ల పురపాలిక కో- ఆప్షన్ మెంబర్ అలక శ్రవణ్ కుమార్ రెడ్డి రూ 10000/లు నగదు బహుమతులను అందించగా, పెంచికల్దిన్నే హైస్కూల్ విద్యార్థి బి వరుణ్ తేజ్(550/600)కు చలసాని ఫౌండేషన్ నిర్వాహకులు చలసాని రాజీవ్, దిర్శించర్ల హైస్కూల్ విద్యార్థిని కర్నే నిఖిత (542/600)కు వ్యాపారవేత్త చీదెళ్ల అనిల్ కుమార్,దాచారం హైస్కూల్ విద్యార్థిని సిహెచ్ సౌమ్య ( 513/600) కు దాచారం సర్పంచ్ సిహెచ్ వీరారెడ్డి రూ 5000/ల చొప్పున నగదు బహుమతులు అందించారు నేరేడుచర్ల హైస్కూల్ నందు ద్వితీయ స్థానం సాధించిన నాలం దర్శిని (528/600), తాళ్లపల్లి రోహన్ (528/600) లకు పాఠశాల హెచ్ఎం బట్టు మధు రూ 2500/ల చొప్పున మరియు సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడల్లో ప్రథమ స్థానంతో రాణించిన నేరేడుచర్ల హైస్కూల్ విద్యార్థులు ఎస్.కె నియామత్ (లాంగ్ జంప్),బంటు సాత్విక్ (రన్నింగ్)లకు రూ 1000/ల చొప్పున కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ నగదు బహుమతులు అందించారు కార్యక్రమానికి రూ 1600/లు వెచ్చించి కొప్పు లక్ష్మీనారాయణ మొమెంటోలను అందించారు కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎం సైదులు రాఘవరెడ్డి చల్లా ప్రభాకర్ రెడ్డి జానకి రాములు ఎం నాగమణి కొనతం వెంకట్ రెడ్డి టి రామ్మూర్తి సిహెచ్ శ్రీనయ్య డి హరీష్ డి సైదమ్మ ఆర్ మానస కట్టా శ్రీనివాస్ రెడ్డి లాల్ సాహెబ్ సరస్వతి పాల్గొన్నారు

## ఎస్ సి, ఎస్టి చట్టంపై సుప్రీం తీర్పు ఆందోళనకరం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 17:ఎస్సి, ఎస్టి చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బహుజన్ సమాజ్ పార్టీ మండల్ అధ్యక్షులు టప్ప భాను చందర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు . ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ . ఎస్సి, ఎస్టి చట్టంలోని సెక్షన్ 3(1)(ఆర్) , సెక్షన్ 3(1)(ఎస్) కింద నేరాన్ని రుజువు చేయడానికి, కుల దూషణ సంఘటన 'ప్రజా వీక్షణలో ఉన్న ప్రదేశంలో' జరగాలని, అది ప్రజల దృష్టికి అందుబాటులో ఉండాలని, అది ప్రైవేట్ స్థలంలో జరిగినా, ప్రజలు దానిని గమనించే అవకాశం ఉండాలని సుప్రీంకోర్ట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పు. దురదృష్టవశాత్తు అని, దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ ఎస్సి, ఎస్టిలపై అఘాయిత్యాలు,విపరీతంగా జరుగుతున్న సమయంలో ,ఈ తీర్పు రావడం వారి హక్కులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందన్నారు, తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ తీర్పును పునఃపరిశీలించాలని అన్నారు.




## మృతుని కుటుంబానికి అండగా ఉంటా మహమ్మద్ రఫీ



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 17 :చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబమైన ముప్పిడి రవీందర్ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరమాసించి వారికి తన వంతు అర్థక సహాయంగా ఐదు వేల రూపాయలు కుటుంబానికి అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ ఉపసర్పంచి చౌదరి శ్రీనివాస్, నీలా సత్తయ్య, కొమ్ము ఎల్లం, నీల బిక్షపతి, ముప్పిడి మల్లయ్య,ముప్పిడి బిక్షపతి,ముప్పిడి రాజు,ముప్పిడి హర్షవర్ధన్,ముప్పిడి బాల్రాజ్,ముప్పిడి నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై భగ్గుమన్న సీపీఐ శ్రేణులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. పెట్రోల్,డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ చేర్యాల మండల కేంద్రంలో అంగడి బజార్ చౌరస్తా వద్ద ఆదివారం సీపీఐ నాయకులు ఆటోకు తాడుకట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన పదమూడు సంవత్సరాల కాలంలో పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు.సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపడంతో రైతులు,కూలీలు,కార్మికులు,చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయని పేర్కొన్నారు.దీంతో మధ్యతరగతి,పేద ప్రజల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, లేదంటే దేశ వ్యాప్తంగా ఆందోళన కార్య క్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,జంగిలి యాదగిరి, మండల కోశాధికారి నంగి కనకయ్య,మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సుంకోజు రజిత, మండల కార్యవర్గ సభ్యులు మనేపల్లి కిష్టయ్య,సిద్దిరాం భద్రయ్య, మల్లం గిరీష్, మల్లయ్య,పోషయ్య, రాజవ్వ, ప్రమీల, కనకవ్వ,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ చేరిన చిట్టోజిపల్లి గ్రామ వార్డ్ సభ్యులు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 17:చేగుంట మండల్, చిట్టోజి పల్లి పంచాయతీ వార్డ్ సభ్యులు, వివిధ పార్టీలకు రాజీనామా చేసి, చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, పి ఏ సి ఎస్ చైర్మన్ మ్యాకల పరమేష్ ఆధ్వర్యంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు పార్టీ కండువా వేసి స్వాగతం పలికారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు

## జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందిన హరికృష్ణ రెడ్డి




మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 17 మే :ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ 90% పైన ఉన్న సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న హరికృష్ణా రెడ్డి. ఇల్లంతకుంట మండలం నుండి జిల్లాపరిషత్ పాఠశాలల నుండి 90 శాతం హాజరు హరికృష్ణారెడ్డి ఒకరే సాధించగా జిల్లా నుండి 45 మంది ఉపాధ్యాయులు 90 శాతం పైగా హాజరు పొందినవారిలో ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం,కొన్నె గ్రామంలో హైస్కూల్లో 2010-2011 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పదహారు సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పలువురు గురువులు మాట్లాడుతూ మా వద్ద విద్యను అభ్యసించి వివిధ హోదాలలో,వ్యాపార సంస్థలలో ఉంటూ ఒక అమూల్యమైన రోజుగా ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం అనేది మా జీవితంలో మరిచిపోని రోజు అని వారు తెలిపారు.తదుపరి పాత రోజుల్లో విద్యార్థులతో ఉన్న తీరును వారు గుర్తు తెచ్చుకొని,తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తదుపరి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము నేర్చుకున్న ఈ పాఠశాల మాకు ఒక మంచి మార్గదర్శకం అయిందని,మా గురువులు యొక్క విద్య ద్వారా,ఆశీస్సుల ద్వారా మా జీవితాన్ని సుఖవంతంగా ఉండేటట్లు జరగడం మా పూర్వజన్మ సుకృతం అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు మ్యాథ్స్ విష్ణుకుమార్,ఫిజిక్స్ రాజకుమార్,లలిత,హిందీ మోసిన్,ఇంగ్లీష్ శ్రీధర్,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




మనప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 17 మే :ఇల్లంతకుంట మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎండాకాలం నందు ప్రజలు ఆరు బయట డాబాలపైన నిద్రిస్తున్నారు కాబట్టి బంగారు ఆభరణాలు మరియు విలువైన వస్తువులు సెల్ఫోన్లు బయట పెట్టుకొని నిద్రించడం జరుగుతుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండండి దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుంది ఇటీవల మన చుట్టుపక్కల ప్రాంతంలో ఆరు బయట నిద్రించిన మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణాలు దొంగలించిన కేసులు నమోదైనవి కాబట్టి ప్రజలు ఆరు బయట నిద్రించకూడదు, అలాగే ఇంటి డోర్లు తెరచి పడుకోవడం జరుగుతుంది, అలాగే విలువైన ఆభరణాలు సెల్ ఫోన్లు వస్తువులు బయట పెట్టుకోకూడదు, దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాము అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మీకు రక్షణగా ఉంటుందని తెలియజేస్తున్నాం.

# పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.బచ్చన్నపేట పట్టణ కేంద్ర పరిధిలో చెక్ పోస్ట్ వద్ద వధ నిమిత్తం అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులను బచ్చన్నపేట పోలీసులు పట్టుకున్నారు.పట్టుబడ్డ నిందితులందరూ మద్దూర్ మండలానికి చెందిన వారు.వారు బచ్చన్నపేట పశువుల సంతకు వచ్చి,అనంతరం రెండు మగ దూడలను వధ నిమిత్తం ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారు. నిందితుల వివరాలు బచ్చన్నపేట పోలీసులు వివరిస్తూ ఆరిఫ్,కనకయ్య,వెంకటేష్ (డ్రైవర్),ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని వారి పేర్లు అబ్దుల్ వజీద్,షన్ను, అని ఈ మేరకు కేసు నమోదు చేయబడుచున్నదని తెలిపారు.ఈ సందర్భంగా బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను తరలించడం నేరం.అటువంటి కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసు వారికి తెలియజేయగలరని తెలిపారు.

# కామ్రేడ్ గంగసాని రఘుపాల్ సేవలు చిరస్మరణీయం




**-ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడు**

**-విద్యార్థి ఉద్యమంలో ఆయన నాయకత్వంలో పనిచేశాను**

**-రఘుపాల్ గారి సంవత్సర వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.జనగామ జిల్లా రఘునాథ్పల్లి మండలం గబ్బేట గ్రామానికి చెందిన హైదరాబాదు నగర మాజీ సీపీఎం కార్యదర్శి,పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గంగసాని రఘుపాల్ సంవత్సర వర్ధంతి కార్య క్రమం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,అతిథిగా హాజరై రఘుపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ..గంగసాని రఘుపాల్,జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పార్టీ బలోపేతం కోసం నిరంతరం పోరాడిన నాయకుడని అన్నారు. ఆయన నిరాడం బర జీవితం,ప్రజల పట్ల అంకిత భావం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.తాను ఉస్మానియా యూని వర్సిటీలో విద్యార్థి ఉద్యమంలో ఉన్న సమ యంలో రఘుపాల్ నాయకత్వంలో పనిచేసినట్లు తెలిపారు. రఘు పాల్ కుటుంబం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చరిత్ర కలిగి ఉందన్నారు.ఆ కుటుంబం ప్రజా పోరాటాలకు అంకిత మైనదని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా,హైదరాబాద్ నగర కార్యదర్శిగా మూడు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.పేద ప్రజల హక్కుల కోసం,సామాన్యుల సమస్యల పరిష్కారం కోసం రఘుపాల్ చివరి వరకు కృషి చేశారని కొనియాడారు.



# అసెంబ్లీ ఎన్నికల హామీల అమలుకు కమిటీ వేయటం అభినందనీయం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. తెలంగాణ ఉద్యమకారులకు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలలో భాగంగా ఉన్న ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలు రెండు వందల యాభై గజాల ఇంటి స్థలం,ఇరవై ఐదు వేల పెన్షన్,బస్ పాస్,గుర్తింపు కార్డు,ఇంటి నిర్మాణానికి పది లక్షల సహాయం సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు ఇరవై శాతం రిజర్వేషన్ హామీలను నెరవేర్చుటకు కె.కేశవరావు అధ్యక్షతన కమిటీ వేయడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేర్యాల మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య గౌడ్,ఫోరం ప్రధాన కార్యదర్శి అందే అశోక్ లు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మండల ఉపాధ్యక్షులు ఎండీ.జహారుద్దీన్, మనోజ్,భాస్కర్,1969 ఉద్యమకారులు అంబటి నరసయ్య,చంద్రయ్య,ఉపేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్టుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు కోటి రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ రాష్టశీలోని వెస్ట్ గోదావరి జిల్లాలోని మొగల్తూరులో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగిని కి యూట్యూబ్ ప్రకటన ల ద్వారా వాట్సప్ గ్రూప్ ల లో పరిచయం అయి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 13 లక్షలు రూపాయలు ఖాతాలో ఇన్వెస్ట్మెంట్ చేపించి మోసపోయిన కేసులో గాను మరియు వివిధ కేసులలో నిందితుడుగా ఉన్న అక్కౌంట్ హోల్డర్ అయిన కడలి చంద్ర శేఖర్ , వయస్సు 23 సం వెస్ట్ గోదావరి జిల్లాలోని మొగల్తూరు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సిహెచ్ .ఆర్ వి ఫణిందర్ ని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూక్యా రవి కుమార్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు ,కానిస్టేబుల్ భాను మూర్తి మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బం దిని ఖమ్మం సిపి సునీల్ దత్,. ఐపీఎస్ అభినందించారు.

# ప్రమాదంలో గాయపడిన బాలుడిని పరామర్శించిన ఎమ్మెల్యే డా. పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,దూల్మిట్ట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. ధూల్మిట్ట మండలం కూటిగల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు సిరిగిరి కనకయ్య కుమారుడు సిరిగిరి రాహుల్ (16) రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడగా,సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న జన గామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఆదివారం ఆసుపత్రికి వెళ్లి రాహుల్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.అదే సమయంలో జనగామ పట్టణం ఐదవ వార్డు కు చెందిన జహంగీర్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఆయనను కూడా పరామర్శించారు. జహంగీర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లా డి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.



## సూర్యాపేటలో ఘనంగా జిల్లాస్థాయి విద్యావిజయోత్సవం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా: ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్వచ్చే ఏడాది ప్రభుత్వ బడుల్లో 10శాతం అడ్మిషన్లు పెంచడమే లక్ష్యంతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాస్థాయి విద్యా విజయోత్సవం సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ మరియు క్రీడా (స్పోర్ట్స్) విభాగాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ప్రతి విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు రూ. 10,000 నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి, భవిష్యత్తులో వచ్చే ఆధునిక అవకాశాలను అందిపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని, క్రమశిక్షణ, ఏకాగ్రతతో కూడిన పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పాఠశాల విద్యాశాఖను కలెక్టర్ అభినం దించారు. ఇదే ఉత్సాహంతో వచ్చే విద్యా సంవత్స రానికి గానూ 'బడిబాట' కార్యక్రమంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 10 శాతం కొత్త అడ్మిషన్లను పెంచేలా ఉపాధ్యాయులందరూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కోవాలని ఆదేశించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కే. అశోక్, డీఐఈవో సులోచన రాణి, సెక్టోరియల్ అధికారులు హరికృష్ణ, సూర్యనారాయణ, పూలన్, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు వనమాల వెంకటేశ్వర్లుతో పాటు వివిధ మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాంసాగర్‌లో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి మండలం, రాంసాగర్ గ్రామంలో దళిత రత్న అవార్డు గ్రహీతలైన తాడూరి ఆనంద్,తాడూరి పరుశరాములు ని ఘనంగా సన్మానించడం జరిగింది.గ్రామ సర్పంచ్ శ్రీమతి అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి,వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్, మాట్లాడుతూ మన గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ఈ ఇద్దరు నాయకులు సమాజ సేవలో చూపుతున్న కృషి అందరికీ ఆదర్శమని, యువత వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అవార్డ్స్ కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు,పాల్గొన్నారు.సుదర్శన్ బాబు మాట్లాడుతూ తాడూరి ఆనంద్,తాడూరి పరుశరాములు, సమాజానికి చేస్తున్న సేవ నిజంగా ప్రశంసనీయం.ఇలాంటి వ్యక్తులను సన్మానించడం ద్వారా మరెందరో సేవాభావంతో ముందుకు రావడానికి ప్రేరణ లభిస్తుంది. భవిష్యత్తులో వీరు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి మరింత సేవ చేయాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు, నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

## చేర్యాలలో పేకాట ఆడుతూ పట్టుబడ్డ నలుగురు యువకులు





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం, గుర్జగుంట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో పోలీస్ సిబ్బంది,హెడ్ కానిస్టేబుల్ సి.శ్రీనివాస్ రావు,కానిస్టేబుళ్లు వెంకటేష్,సిహెచ్ ప్రశాంత్,లు గ్రామ శివారులోని జంగని రాజు కి చెందిన బావి దగ్గరికి వెళ్ళగానే పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని పట్టుకున్నామని వారిని విచారించగా మూడు ముక్కల పేకాట ఆడుతున్నామని చెప్పారన్నారు.ఈ సందర్భంగా చేర్యాల ఎస్ఐ. అపూర్వ రెడ్డి నిందితుల వివరాలు తెలియజేస్తూ కొత్త దొమ్మాట చెందిన చింతల కరుణాకర్,చేర్యాల పట్టణానికి చెందిన ములుగోజు ఉపేందర్, గుర్జగుంట గ్రామానికి చెందిన జంగని రాజు,బుట్టి రామచంద్రం,అని తెలిపారు.వీరందరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పేకాట ఆడుతుండగా చేర్యాల పోలీస్ పట్టుకున్నారన్నారు.వారి వద్ద నుండి పేక ముక్కలు,రెండు వేల రెండు వందల రూపాయల నగదు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. చేర్యాల మండలంలో ఎవరైనా మత్తు పదార్థాలు సేవించిన,అమ్మిన,పేకాట ఆడిన,ఎలాంటి చట్ట వ్యతిరేక పనులు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలంలోని ముస్త్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతిలో నలభై ఆరు మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఇందులో క్లాస్ ఫస్ట్ గా వారణాసి సాయి తేజ 533 మార్కులు సాధించడం,జి.నందిని 516 మార్కులు సాధించి రెండవ స్థానంలో ను,నందకిషోర్ 504 మార్కులు సాధించి తృతీయ స్థానం పొందడం ఈ సందర్భంగా వీరికి ప్రధానో పాధ్యాయురాలు ప్రేమలత సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం అధ్యక్షులు కొంగరి వెంకట మావో ఈ సందర్భంగా ఈ ముగ్గురు విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించడం జరిగింది. అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణత చెంది అధిక మార్కులు సాధించడం ఇది మొదటి మెట్టుగా భావించి రాబోయే రోజుల్లో మరింత పట్టుదలతో కష్టపడి పై చదువులు చదివి ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని విద్యార్థులను ఆశీర్వదిస్తు రాబోయే రోజుల్లో గొప్ప స్థానానికి చేరుకొని ఉన్న ఊరును,చదువుకున్న బడిని,విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సన్మాన గ్రహీతల తల్లిదండ్రులు,కామ్రేడ్ కొంగర నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ట్రస్టు సభ్యులు ఎండీ ఎజాస్,రేపాక కుమార్,తదితరులు పాల్గొన్నారు.




## బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి పార్టీకి చెందిన దళితులకే ఇవ్వాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని పదవి ఖాళీ అయినందున సదరు పదవిని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకునికే కేటాయించే విధంగా జనగామ డీసీసీ మరియు ఇంచార్జ్ కు దళిత నాయకుని పేరును ప్రతిపాధించి అధ్యక్షునిగా నియమించుటకు చర్యలు చేపట్టాల్సిందిగా సూచించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ని కలిసి విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్,బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్,బచ్చన్నపేట మండల యువజన నాయకులు కళ్లెం రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందారం క్రాంతి,అల్వాల రమేష్, బొట్టు గణపతి,తదితరులు పాల్గొన్నారు.